# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 21
జులై 2024 , పేజీలు 08


## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జూలై 20, సూర్య మేజర్ న్యూస్ :**

మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయానికి వెళ్లే రహదారికి ఇరుప్రక్కల జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, నస్పూర్ పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు సమతుల్య వాతావరణం అందించాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, మంచిర్యాల, నస్పూర్ మండలాల తహసిల్దార్లు రమేష్, శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ పర్సన్ సురిమిళ్ళ వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, వార్డు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అత్యధిక వర్షపాతం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**మంచిర్యాల టౌన్,జులై 20,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శనివారం ప్రకటనను విడుదల చేశారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు.అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నందున డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని,సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు,డ్యామ్స్,వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు అని సూచించారు.



### చూపరులను మంత్రముగ్ధులను

## చేస్తున్న చింతల మధర జలపాతం

**తిర్యాణి,జులై20,సూర్య మేజర్ న్యూస్**

కొమురం జిల్లా తిర్యాణి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో చింతల మధర జలపాతం చూపరులను ఆకట్టుకుంటుంది. ఏత్తైనా కోండ పై నుండి పడే నీరు మంచు తుంపర్లతో చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. వర్షం పడుతుండడంతో, సందర్శకులని ఎవరిని కూడా జలపాతం వద్దకు అనుమతిండంలేరు.వర్షాలు తగ్గాక సందర్శకులను అనుమతిస్తామని ఏకో టూరిజం అధికారులు తెలిపారు.

### జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్ పౌల్ట్రీ కార్యక్రమాల ఏర్పాటుకు

## తగిన చర్యలు చేపట్టాలి...జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,జులై20,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను, పౌల్ట్రీల ఏర్పాట్లు చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్, పౌల్ట్రీల పై జిల్లా సమైఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ



మహిళా సంఘాల ద్వారా మహిళలను ఐదు సంవత్సరాలలో ఒక కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం కాగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకుని జిల్లాలోని మహిళలు లక్ష్యాలను అధిగమించి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.మైక్రో ఎంటర్ ప్రైజెస్,మీ సేవా కేంద్రాలు,స్టిచింగ్,మహిళా శక్తి క్యాంటీన్ గురించి మహిళా సమైక్య సంఘాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

### పౌల్ట్రీ మదర్ యూనిట్లు వివరాల పై సమీక్ష

జిల్లా, మండల, గ్రామాల వారీగా మహిళా సమైక్య సంఘాల గ్రూప్ లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని అన్నారు.మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని అదిలాబాద్, ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్‌లలో ఏర్పాటు చేయాలని, అందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు.మొబైల్ హెూటల్స్, బస్టాండ్ సమీపంలో,జనాలు ఎక్కువగా రద్దీ ఉన్న చోట గుర్తించి క్యాంటీన్‌లు ఏర్పాటు చేసుకొని మంచి నాణ్యతతో కూడిన ఆహారం తయారుచేయాలని అన్నారు.అందుకు ఇదివరకే శిక్షణా పొంది ఉన్నారని తెలిపారు.అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులను, ప్రతి మూడవ శనివారం తల్లిదండ్రులతో సమావేశాలు, తదితర వాటి పై అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ఉండాలనీ, విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ సమావేశం లో డిఆర్‌డిఓ. సాయన్న, డిపిఎం.,ఏపిఎం. మహిళా సమైక్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో

## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని ఈవీఎం గోదాంను శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడీఎం నదీం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, సిరికొండ రమేష్, మజార్, గంద్రత్ రమేష్, అధికారులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### నిరంతర వర్షాల దృష్ట్యా

## ప్రజల సహాయార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూలై 20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాలు నిరంతరంగా కురుస్తుండడంతో పాటు రాబోవు 2 రోజులు వర్ష సూచన ఉన్నందున వరద ప్రభావిత ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజా రక్షణ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,ప్రజలు ఆందోళన పడవద్దని తెలిపారు. ఈ క్రమంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, వరద పరిస్థితులలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలు సహాయం కోసం కంట్రోల్ రూమ్ నం.08736-250501, 08736-250502లలో సంప్రదించవచ్చని, తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నూతన పట్టాదారులు

## రైతు భీమా నమోదుచేసుకోండి

**పెంచికల్పేట్ ,,జూలై 20, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్పేట్ మండలంలో శనివారం ఏ డి ఏ రాజుల నాయుడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా పట్టా పాసుబుక్ వచ్చి 18 నుంచి 59 సంవత్సరాలు మధ్య వయస్సు ఉన్న వారు సంబంధిత ఏఈఓలని సంప్రదించి రైతు భీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు.కావాల్సిన పత్రాలు,కొత్త పట్టా పాసుబుక్.,రైతు ఆధార్ కార్డు.,నామినీ ఆధార్ కార్డు.,రైతు భీమా నమోదు ఫారంకు జత చేసి మీకు దగ్గర్లో ఉన్న రైతు వేదికలా వద్దా కానీ మీ క్లస్టర్ ఏ ఈ ఓ లకు అందచేయాలనీ సూచించారు.

### ఆగస్టు 15 లోపు

## అందరికీ రుణమాఫీ అవుతుంది

### - జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**తలమడుగు,జూలై 20, సూర్య మేజర్ న్యూస్:**

రైతులు ఎవరు రూ.1 లక్ష రుణమాఫీ కానివారు నగదు పడిన తక్కువ పడినవారు కంగారు పడకుండా ధైర్యంగా ఉండాలని మీకు ఆగస్టు 15 లోగా న్యాయం చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. 2024 మొదటి విడత ఒక లక్ష రుణమాఫీ వెయ్యడం జరిగింది తలమడుగు మండల కేంద్రంలో గల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లో అర్హులైన రైతులకు రుణమాఫీ రాని వాళ్లకు వచ్చిన తక్కువ నగదు జమ కావడంతో శనివారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య బ్యాంకుకు చేరుకొని రైతుల సమస్యలపై మేనేజర్ ను అడగడం జరిగింది. ఐదు బ్రాంచ్ లలో రైతులకు రావలసిన నగదు కంటే తక్కువ నగదు జమ కావడాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఆ బ్యాంకుకు సంబంధించిన ఐదు బ్రాంచ్ లాల్లో ఫేస్ వన్ నందు జమ చేయబడిన రైతు యొక్క వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్ కి పై అధికారులకు పంపడం జరిగిందన్నారు. రైతులు ఎవరు చింతించవద్దని ఆగస్టు 15 వరకు అందరికీ రుణమాఫీ నగదు మొత్తం తప్పనిసరిగా రావడం జరుగుతుందని సూచించారు. రుణమాఫీకి సంబంధించిన సమస్య ఏదైనా ఉన్నట్లయితే మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి మండల వ్యవసాయ అధికారినీ సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి మహేందర్ ఏఈఓ సరిత బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ కిసాన్ మిత్ర కోఆర్డినేటర్ రామకాంత్ యాదవ్ లు ఉన్నారు.



### సరైన రోడ్డు లేకపోవడంతో

## ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

**జైనూర్ జులై20 సూర్య మేజర్ న్యూస్**



జైనూర్ మండల కేంద్రంలోని గూడా మామాడ గ్రామపంచాయతీ కొలం గూడా గ్రామానికి వెళ్తున్న రహదారి గ్రామం కనీసం రోడ్డు మార్గం కూడా లేని పరిస్థితి రోడ్డు లేక పూర్తవుతున్న ఇప్పటిదాకా ఎంతోమంది ఎమ్మెల్యే ఎంపీ లు వస్తువు పోతూ ఉంటారు. వర్షం వస్తే రోడ్డు బురద బురద అవుతుందని అన్నారు.కానీ రోడ్డు విషయంలో మాత్రం ఈ చొరవ తీసుకోకుండా వ్యవహరిస్తున్నారు. ప్రజలు రోడ్డు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తులుపుతున్నరు. రోడ్ సరైన.రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఆదివాసులు కొలం గూడా గ్రామానికి చెందిన రోడ్డు మట్టి పోసి వరకు ఆపడంతో వర్షానికి పడ్డ ఎటు వెళ్లకపోవడంతో వృధా లో ఆటో వెళ్లకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఆదివాసులు ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని గ్రామస్తులు తెలియజేశారు.

### బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**బెల్లంపల్లి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్:**

నేరాలు నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పర్యవేక్షణలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్,బెల్లంపల్లి2 టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ళగురిజాల ఎస్ఐ నరేష్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్‌తో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్,ఎంట్రీ,ఎగ్జిట్ గేట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలు లలో మరియు స్టేషన్ పరిధిలో ఉన్న హోటళ్లు తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘా ఉంటుంది అని దానిలో భాగంగానే ఈరోజు రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయ్, డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుంది కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటూ మత్తు కోసం అడ్డదారులు తొక్కుతూ జల్సా జీవితం కోసం సులభంగా డబ్బులు సంపాదించాలని అక్రమ మార్గంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ అమాయక యువతను చెడు మార్గాల వైపు మళ్ళించి గంజాయికి బానిసలుగా చేస్తున్నారన్నారు. అలాంటివై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## జంగావ్‌లో భారీ గుట్కా పట్టివేత

**జైనూర్ ,జులై19, సూర్య మేజర్ న్యూస్**



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాఎస్పీ డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు శనివారం జైనూర్ మండలం లోని జంగావ్ గ్రామంలో కిరణ షాప్‌లో ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారు అని గుర్తించి వాటిని పట్టుకుని వివరాలు అడిగి తెలుసుకోగ కిరణ్ షాప్ యజమాని హెూర్ మహదేవ్. నర్సింగ్ చెందిన గోదాంలో అందజ ఇరవై తొమ్మిది వేల 29,120 గుట్కా పట్టుకొని జైనూర్ పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ తెలియజేశారు.ఎవరైనా విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే తమకు కాల్ చేసి వారి యొక్క వివరాలను తెలియజేయాలని,అట్టి సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచాభాడుతాయి తెలియజేశారు. ఈ టాస్క్ లో పాల్గొన్న వారి టాస్క్ ఫోర్స్ సిఐ.రాణా ప్రతాప్,ఎస్ఐ.గంగన్న, పీసీలు సంజీవ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ముదిరాజ్ కులాన్ని

## బీసీ డీ నుండి బీసీ ఏ కు మార్చాలి

### - ముదిరాజ్ మహాసభ డిమాండ్



**బెల్లంపల్లి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభ సంఘం ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాసిల్దార్‌కు వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ ప్రజలు 48 లక్షల మంది జనాభా ఉన్నారు. వీరి ఆర్థిక స్థితిగతులపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు అభయ హస్తం ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్ కులాన్ని బీసీ డి నుంచి బీసీ ఏ లోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్ర మండల కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి ఏ లోకి మార్చగలరని ముదిరాజ్ మహాసభ ద్వారా మరియు బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు నెల్లి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదు శ్రీధర్, పోలు కొమురయ్య, పొలు రమేష్, మత్తమారి ఉమా మహేష్, ముదిరాజ్ బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## మేకల మార్కెట్ బహిరంగ వేలం

**శ్రీరాంపూర్, జులై 20, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల తీగల పహాడ్ యాదవ నగర్ లోని మేకల మార్కెట్ రుసుము వసూలు ఇంతకుముందు వాయిదా పడినందున ఇట్టి వేలంను తిరిగి 25-07-2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో వేలం జరుగుతుందని నస్పూర్ మున్సిపాలిటీ ఒక ప్రకటనలో తెలిపినారు. కావున ఆసక్తి గలవారు 22-07-2024 నుండి 24-07-2024 రోజులలో 50,000 కమిషనర్ మున్సిపాలిటీ పేరు మీద బ్యాంకులో డిడి తీసి నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఇవ్వగలరు.

పేదింటి ఆడపడుచులకు

## కళ్యాణ లక్ష్మి పథకం వరం

- త్వరలో తులం బంగారం ఇస్తాం
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఇంద్రవెల్లి,జులై20,సూర్య మేజర్ న్యూస్ :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరమని,పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 16మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని, గతంలో వరంగల్ డిక్లరేషన్ సభలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం నేడు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 1 లక్షలోపు గల రుణాన్ని మాఫీ చేసిందని తెలిపారు.రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. త్వరలో లక్ష రూపాయాలతో పాటు తులం బంగారం అందజేస్తామని తెలిపారు.వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖడే ఉత్తం, జహీర్ మెస్రం నాగ్ నాథ్,నాగోరావ్ పాల్గొన్నారు.

భైంసా ఏఎస్పీని సన్మానించిన

## హమారా సహారా యూత్ సభ్యులు

**భైంసా,జులై 20,సూర్య మేజర్ న్యూస్** భైంసా డివిజన్ నూతన ఏఎస్పీగా వచ్చిన అవినాష్ కుమార్,భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి,భైంసా రూరల్ సీఐ నైలు లను హమారా సహారా యూత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయ్యూబ్ అహ్మద్,సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హమారా సహారా యూత్ రాష్ట్ర అధ్యక్షులు అయ్యూబ్ అహ్మద్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఏ వ్యక్తికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం అయితే హమారా సహారా యూత్ సభ్యులు వెంటనే స్పందించి రక్తదానానికి ముందుకు వస్తున్నారని ఏఎస్పీకి వివరించారు. అంతేకాకుండా సమాజంలో బడుగు,బలహీన,పేద ప్రజలకు అండదండలుగా తమ యూత్ సేవలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో హమారా సహారా యూత్ భైంసా టౌన్ అధ్యక్షులు తంజీద్ కాశీఫ్,భైంసా టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ అంజాద్,మండల అధ్యక్షులు షేక్ ఇమ్రాన్,కుబీర్ మండల అధ్యక్షులు,బిఎన్ఎస్ ఛానెల్ రిపోర్టర్ కొత్తూరు శంకర్, తదితరులు ఉన్నారు.



ఏఎస్పీని సన్మానిస్తున్న హమారా సహారా యూత్ సభ్యులు

సీజనల్ వ్యాధులపై

## పాఠశాల విద్యార్థులకు అవగాహన

**భైంసా,జులై 19,సూర్య మేజర్ న్యూస్** భైంసా పట్టణంలోని సుభద్ర నిలయం పులేనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో బాలికా విద్య కార్యక్రమంలో భాగంగా



భైంసా పట్టణ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు,శిశు మందిర్ పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ బందెల నరేష్ పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.అంతేకాకుండా చిన్నారులు ఉండవలసిన బరువు కంటే తక్కువ బరువు ఉండడానికి గల కారణాలు తెలుపుతూ,ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ అమ్మ వండి పెట్టిన ఆహారం తినాలని,ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బందేల దేవేందర్,పాఠశాల ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇన్చార్జి సట్ల పోతన్న,ఉపాధ్యాయులు శిరోమణి,సుజాత,కల్పన,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్లు ఆవిష్కరణ



**ఇచ్చోడ, జులై 20 సూర్య మేజర్ న్యూస్ :** ఇచ్చోడలో ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ గురువారం ఆవిష్కరణ ఇచ్చోడ సిఐ భీమేష్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. సిఐ భీమేష్ మాట్లాడుతూ ఈనెల26,27,28, తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ కే బి ఆర్ కన్వర్షన్ హాల్లో ఫోటో ఎక్స్పో జరగబోయే ఈ మంచి అవకాశాన్నిప్రతి ఒక్కరూ వినియోగించు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ ,బజార్హత్నూర్,ఇచ్చోడ మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొని ఫోటోగ్రాఫర్ల ఎక్స్పోను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మచ్చ అజయ్, మండల ఉప అధ్యక్షులు ఎరేకర్ దయాకర్,ట్రెజరర్ ఎర్రమ్ మహేష్, కార్యదర్శి వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేష్, రాహుల్ ,నరసయ్య, విక్రమ్, ప్రశాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గురు పూర్ణిమ ఆషాఢమాసం గోరింటాకు పండగ

**ఇచ్చోడ, జులై 20 సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గురు పూర్ణిమ మరియు ఆషాఢమాసం గోరింటాకు పండగ ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మిట్టపల్లి నాగమణి ,విశ్రాంత ఉపాధ్యాయులు బొడ్డు భోజన్న,కమిటీ సభ్యులు సామంపెల్లి సుదర్శన్ పాల్గొన్నారు. భోజన్న విద్యార్థులకు, ఆచార్యులకు గురు పూర్ణిమ,వ్యాస పూర్ణిమ విశిష్టత గురించి వివరించారు, వ్యాస మహర్షి చిత్ర పటానికి పూజలు జరిపిన అనంతరం ఆచార్యులు విద్యార్థులకు ఆషాఢమాసంలో వర్షాలు పడుతున్నాయి.కాబట్టి వాతావరణం చల్లబడి సూక్ష్మ క్రిములు చేతులను అంటి మనం రోగాల బారిన పడకుండా గోరింటాకును చేతులకు పట్టించే పండగ గురించి విద్యార్థులకు వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొజన్న,నాగమణి గురు పూర్ణిమ సందర్భంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో ప్రదానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్,ఆచార్యులు,పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ లో

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు

-గంజాయి,మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తాం
-మంచిర్యాల ఏసీపీ ప్రకాష్



**మంచిర్యాల టౌన్, జులై 20,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ పర్యవేక్షణలో పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైల్వేస్టేషన్‌లో గంజాయి, మాదకద్రవ్యాల వంటి వాటిని అరికట్టడం, రవాణా, నియంత్రణలో భాగంగా మంచిర్యాల పట్టణ ఎస్ఐ,సిబ్బంది,నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది తో ముమ్మరంగా రైల్వేస్టేషన్ పరిసరప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ కేంద్రాలు,మహారాష్ట్ర వైపు నుండి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలను,అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్,రవాణా బ్యాగులను,ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేసారు.మాధకద్రవ్యాలు, గంజాయి పంటలు సాగు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం, ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది అని తెలిపారు.వారిపై ప్రత్యేక నిరంతరం నిఘా ఉంటుందని,జిల్లాకు మహారాష్ట్ర,ఇతర ప్రాంతాల నుండి గంజాయి రవాణా రైల్వే మార్గం ద్వారా చేసే అవకాశం ఉన్నందున ఈ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుంది అని సీఐ బన్సీలాల్ తెలిపారు.

ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు బ్యాగుల అందజేత



**జన్నారం, జులై 20 ,సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా బట్టలు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. మనసున్న మహామూర్తులైన ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు 100 మంది విద్యార్థులకు బ్యాగులు మరియు 600 నోటు బుక్స్ ను అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.కవిత, బోర్లకుంట సాగర్, ముత్తే తిరుపతి, నరసయ్య, లక్ష్మయ్య, జ్యోత్స్న, సింధు తదితరులు ఉన్నారు. ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ గా మంగీలాల్

## పలువురు అటవీ అధికారుల బదిలీలు

**జన్నారం, జులై 20,సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో పలువురు అటవీ అధికారులు బదిలీ అయ్యారు. ఈనెల 19న వరంగల్లో జరిగిన కౌన్సిలింగ్‌లో ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్‌గా మంగీలాల్ నియామకమయ్యారు. అదేవిధంగా ఈ డివిజన్ నుంచి ఇద్దరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు బదిలీ కాగా ఇతర ప్రాంతాల నుంచి ఇద్దరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు హేమలత, సాగరికలు బదిలీపై ఇక్కడికి రానున్నారు. అదేవిధంగా ఈ డివిజన్ నుంచి నలుగురు సెక్షన్ ఆఫీసర్లు తమ తమ స్థానాల నుంచి బదిలీ కాగా మరో నలుగురు ఇతర ప్రాంతాల నుంచి కౌన్సిలింగ్‌లో రానున్నారు. అలాగే 14 మంది బీట్ ఆఫీసర్లు సైతం తమ తమ స్థానాల నుంచి బదిలీ అయ్యారు. వారంతా పది రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## సమాజసేవకునికి ఘనంగా సన్మానం



**భైంసా,జులై 20,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సమాజ సేవకుడు, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సావ పండరిని తెలుగు ప్రభుత్వ ఉపాధ్యాయులు గంగుల చిన్నన్న,తానూర్ మండల మాజీ జెడ్పీటిసి ఉత్తమ్ బాలేరావు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆయన చేస్తున్న సేవలకు గాను డాక్టరేట్ పట్టా రావడం ఆనందంగా ఉందని అన్నారు.

### వన సంరక్షణ మనందరి బాధ్యత
### -ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్

**కుబీర్,జులై 20,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మానవ మనుగడకి వృక్షాలు ఎంతగానో దోహదపడతాయని,వృక్ష సంపద కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు.ఇందులో జిల్లా సేవా ప్రముఖ్ ఆడేపు శ్రీనివాస్,పాఠశాల అధ్యక్షులు ప్యాట లక్ష్మణ్,ప్రధానాచార్యులు ఈర్ల హన్మాండ్లు,ప్రబంధకారిణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడెం ప్రాజెక్టు నుండి నీటి విడుదల

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా ఆదివారం రోజున ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ చేతుల మీదుగా సాగు నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వానాకాలం పంటల సాగు కొరకు ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని వృధాగా పోనీయవద్దని రైతులకు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విట్టల్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.



# ఓం శ్రీ గురుభ్యో నమః

### -నేడే గురు పౌర్ణమి

**బోథ్, జులై 20,సూర్య మేజర్ న్యూస్**

నేడు గురుపౌర్ణమి, గురువును పూజించు కోవడానికి గురువు మనకిచ్చిన ఒక వరం వ్యాస పౌర్ణమి. తల్లి తండ్రి మనకు జన్మనిస్తే, అలాంటి మనిషి జన్మను సర్థకం చేసుకోవడానికి గురువు ఇచ్చే వరం జ్ఞానం.గురులో "గు" అంటే అంధకారం లేదా అజ్ఞానం, "రు" అంటే తొలగించడం అని అర్థం.గురువు అనే పదానికి అజ్ఞానాన్ని తొలగించే వారు అని అర్థం. పురాణాల ప్రకారం, వేదాలను నాలుగు భాగాలుగా విభజించి,వేద వాఙ్మయాలను సామాన్యుడి చెంతకు చేరేలా చేయడంలో





వ్యాసుడి కృషి మరువలేనిది. పంచమ వేదంగా పిలువబడే మహా భారతాన్ని మనకు అందించిన వ్యాసుడు పుట్టినరోజు కాబట్టి ఈరోజు గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా పాటిస్తున్నారు.గురువు తన జీవితంతం కష్టపడి నేర్చుకున్న విద్యను ఎలాంటి లాభాపేక్ష చూడకుండ శిష్యుడికి ధర పోస్తాడు అలాంటి గురువులకు మనం ఏమిచ్చి వారి ఋణం తీర్చుకోగలం,ఒక సాష్టాంగ ప్రణామం తప్ప.

బోథ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గురు పౌర్ణమి ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ వ్యాస పౌర్ణమి విశిష్టత గురించి, గురువు అంటే అజ్ఞాన్ని తొలగించి, జ్ఞానం అనే వెలుగు లోకి తీసుకువెళ్ళేవాడే గురువు అని,విద్యార్థులకు గురువు ప్రాధాన్యత,తల్లిదండ్రులు ప్రాధాన్యత గురించి వివరించారు.విద్యార్థులు చదువుతో పాటు మంచి సంస్కృతి, క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా
## తగు జాగ్రత్తలు తీసుకోవాలి - ఎస్సై కాంత్

**నేరడిగొండ, జులై 20,సూర్య మేజర్ న్యూస్.**

మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ ప్రజలను కోరారు భారీ వర్షాల వల్ల వాగులు వంకలు నదులు ఉప్పొంగిపొంగటం వలన వరద ఉధృతి అధికంగా ఉంటుంది ఎవరు వాగులు దాటావద్దని రైతులు పొలాలలో కరెంటు స్తంభాలను వైర్లను తాగవద్దని నదుల వద్ద సెల్ఫీలు దిగవద్దని తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు వాగులు ప్రాజెక్టులు చెరువులు వద్దకు



మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అన్నారు వర్షాల వల్ల వాహనదారులు పరిమిత వేగంతో వెళ్లాలని సూచించారు శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్ల వద్ద ఉండకూడదని అన్నారు కుంటాల జలపాతానికి వచ్చే పర్యటకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సెల్ఫీలు దిగకూడదని తెలిపారు. అత్యవసర సమయాల్లో సహాయం కోసం ఇచ్చోడ సీఐ నంబర్ 8712659936 నిడదవోలు ఎస్సై ఫోన్ నెంబర్ 8712659947 కు సమాచారం అందిస్తే తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

### శిశు మందిర్ పాఠశాలలో
## ఘనంగా గురుపూజ కార్యక్రమం

**భైంసా,జులై 20,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని సుభద్ర నిలయం పులేనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం గురుపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ గ్రామీణ వికాస ప్రముఖ్ నాగమణి లింగన్న పాల్గొని విద్యార్థులకు గురువు యొక్క ప్రాధాన్యత,విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల యొక్క ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్,అకాడమిక్ ఇంచార్జి ఎస్.పోతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
## న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన



**బజార్‌హత్నూర్, జులై 20,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నూతన న్యాయ చట్టాలపై అవగాహన, లోక్ అదాలత్,ఈవ్ టీజింగ్,నాన్ వాయిలెన్స్,మత్తు పానీయాలు సేవించడం,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారులు, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలకు
## ప్రభుత్వ బ్యాంకులు లోన్లు ఇవ్వాలి

### - బీఎమ్మెస్ జిల్లా మాజీ సెక్రటరీ వెంగళ రాజమల్లు డిమాండ్

**బెల్లంపల్లి, జులై 20, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలకు ప్రభుత్వ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని బీఎమ్మెస్ మాజీ జిల్లా కార్యదర్శి వెంగళ రాజమల్లు, బీ జే పీ జిల్లా కార్యదర్శి కాయిల్కార్ గోవర్ధన్‌లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ బ్యాంకులు ఇళ్ల స్థలాల పట్టాలకు లోన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించి లోన్లు పొందుతూ నేడు ఆర్థిక దోపిడి గురవుతున్నారని వారు ప్రభుత్వాలు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలకు ప్రభుత్వ బ్యాంకులు విలువ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇళ్ల స్థలాల పట్టాలకు వాల్యూయేషన్ సర్టిఫికెట్లు జారీ చేసేలా ఎమ్మెల్యే గడ్డం వినోద్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రభుత్వం నుంచి జీవో జారీ చేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## అత్యవసర సమయాల్లో తప్పా బయటకి రాకూడదు ... జిల్లా ఎస్పీ గౌస్ అలం

**ఆదిలాబాద్ టౌన్,జులై20,సూర్య మేజర్ న్యూస్**



రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తత అయిందని, ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ గౌస్ అలాం అన్నారు. 24 గంటలు అందుబాటులో నూతన డిఆర్ఎఫ్ బృందం లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, అత్యవసర సమయంలో 08732 26246 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు. రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజులపాటు ఆదిలాబాద్ జిల్లాకు భారీ వర్షాలు రెడ్ అలర్ట్‌ను సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా ఎస్పీ గౌడ్ అలా సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతో విధులు నిర్వహించాలని సూచించారు.

## జిల్లా కేంద్రంలోని పలు మండలాల్లో భారీ వర్షం

**ఆదిలాబాద్ టౌన్,జులై20,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తాంసి ,తలమడుగు ,బీమ్పూర్ జైనథ్, బేల ,గుడిహత్నూర్ ,ఇచ్చోడ ,బోత్ ,నేరడిగొండ మండలాల్లో భారీగా వర్షం నమోదయింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. అదిలాబాద్ అర్బన్ లో 52 మిల్లీమీటర్ల వర్షం పదం నమోదు కాగా జైనాథ్ మండలంలో 44 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది వర్షంలో చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకారులకు అధికారుల ప్రమాద హెచ్చరికలు సూచించారు.

### వరద పరిస్థితుల దృష్ట్యా

# ప్రత్యేక రక్షణ చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 జూలై సూర్య మేజర్ న్యూస్**

వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.శనివారం జిల్లాలోని కెరమెరి మండలం అనార్ పల్లి, సంగ్వి గ్రామాలను సందర్శించి గ్రామాలలో వరద పరిస్థితులు, చేపట్టవలసిన చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో నదులు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో నదులు, కల్వర్టులు, వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వరదల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే గ్రామాలలో గర్భిణులను గుర్తించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని,ఆరోగ్య కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది తమ పరిధిలో ఇండ్లను సందర్శించి సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద పరిస్థితులలో సహాయం కోసం ఫోన్ నం. 08733-279033, మొబైల్ నం. 6304686505 లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల తహసిల్దార్, ఎస్.ఐ., మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగన, శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ టౌన్,జులై20,సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ రూరల్ మండలం బంగారు గూడలో కాంగ్రెస్ పార్టీ



ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావు మేనత్త భగీర్తాబాయి గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణ,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం బంగారు గూడకు వెళ్లి భగీర్తాబాయి ఆత్మకు శాంతి చేకూరాలని పూజలు చేశారు.వారి కుమారులు సీతయ్య గంగారాం పరుశురాం పటేల్ లతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారితో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంకోలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తల్లి లసుంబాయి ,అదే గ్రామానికి చెందిన రైతు బండి నర్సింలు,కాంగ్రెస్ కార్యకర్త చంద్రకాంత్ రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల మల్లయ్య యాదవ్, పోతన్న యాదవ్, సోమన్న యాదవ్, రమేష్ పటేల్,చారి,అష్రాఫ్,సుధాకర్ గౌడ్, మేస ఎల్లయ్య, లక్ష్మారెడ్డి ,చిన్నస్వామి, బడుగు గంగన్న, మెంతెపు నగేష్, మేస రమేష్, మేశ్రం రవి,ఎల్టి బోజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెను ప్రకారం

# పోషక ఆహారం అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ , 20 జూలై ,సూర్య మేజర్ న్యూస్**

వసతి గృహాలలో విద్యార్థినులకు సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సజీవన్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వసతి గృహ ఆవరణ, విద్యార్థులు గదులు, పరిసరాలు, మూత్రశాలలు,రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఉదయం వేళ అందించే అల్పాహారం పై విద్యార్థినులను వివరాలు అడుగగా ఇడ్లీ, పులిహోర, టమాటా రైస్ ఇస్తున్నారని తెలిపారు.విద్యార్థిని సరిపడా స్నానపు గదులు,



మూత్రశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహం ఆవరణ, పరిసరాలు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, విద్యార్థులకు తయారుచేసే వంటలలో తాజా సరుకులు,



కూరగాయలనే వినియోగించాలని,కాల పరిమితి ముగిసిన వస్తువులను ఉపయోగించకూడదని తెలిపారు.వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థినులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజల సౌకర్యార్థం

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 జూలై సూర్య మేజర్ న్యూస్**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ముందస్తు చర్యలు తీసుకునే విధంగా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ పని చేస్తుందని అన్నారు. వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడం, విద్యుత్ సరఫరా లో అంతరాయం, వరద పరిస్థితులు ఇతర సమస్యలపై ప్రజలు కంట్రోల్ రూమ్ సహాయం పొందవచ్చని తెలిపారు. జిల్లాలో నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు అటువైపుగా వెళ్లకుండా సంబంధిత శాఖల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందిని వాగులు, వంతెనలు,కాజ్‌వేల వద్ద సహారా ఉంచడం జరుగుతుందని




తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని, రైతు రుణమాఫీ, విపత్తు నిర్వహణ సంబంధిత సహాయం కోసం ఫోన్ నం. 08733-279033, మొబైల్ నం. 6304686505లలోసంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రఫతుల్లా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద పరిస్థితుల దృష్ట్యా

# ప్రత్యేక రక్షణ చర్యలు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్,20 జూలై సూర్య మేజర్ న్యూస్**

వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ%ణ.ఎ%. శ్రీనివాస్ రావు తో కలిసి జిల్లాలోని కొమురం భీం అసిఫాబాద్ మండలంలోని తుంపెల్లి వాగునుసందర్శించి గ్రామాలలోని వరద పరిస్థితులు,చేపట్టవలసిన చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో నదులు, కల్వర్టులు, వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వరదల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే గ్రామాలలో గర్భిణులను గుర్తించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది తమ పరిధిలో ఇండ్లను సందర్శించి సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద పరిస్థితులలో సహాయం కోసం ఫోన్ నం. 08733-279033, మొబైల్ నం.6304686505లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ రాజ్యస మండలాధికారి లోకేశ్వర్ అసిఫాబాద్ కొమరం భీమ్ తాసిల్దార్ దేశ్పాండే శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పథకం అమలులో గందరగోళం

**ఆదిలాబాదు,జులై 20, సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నికల సమయంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పినా పథకం అమలులో ప్రభుత్వం రైతులకు గందరగోళాన్ని సృష్టిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఆరోపించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ పథకాన్ని తాము స్వాగతిస్తున్నప్పటికీ, పలుచోట్ల అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని అన్నారు. వెంటనే అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పేద వృద్ధురాలి అంత్యక్రియలు చేపట్టిన యువకులు

**ఆదిలాబాదు,జులై20, సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్లో అనారోగ్యంతో మృతి చెందిన ఓ వృద్ధురాలు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్న యువకులు. లెప్రసీ కాలనీలో ఉంటున్న పేద మహిళ లక్ష్మీ బాయి భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది.శనివారం మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలు చేయడానికి కుమారుడు నందుకు స్తోమత లేకపోకడంతో మానవసేవే మాధవసేవ సమితి సభ్యులు ముందుకొచ్చారు.శ్రీపాద శ్రీనివాస్,చిందం దేవిదాస్,కనకా నర్సింగ్, నాగన్న, మహేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి సిఆర్ఆర్ సేవలు మరువలేనివి

**ఆదిలాబాదు,జులై20, సూర్య మేజర్ న్యూస్ :**

పార్టీలకు అతీతంగా అభిమానం పొందిన నాయకుడు మాజీమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత సి. రామచంద్రా రెడ్డి అని డిసిసిబి డైరెక్టర్ బాలురి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్లో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి సిఆర్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

# కూతురు కోసం తండ్రి ఆవేదన

- ఆదుకోవాలని దాతల కోసం ఎదురుచూపు

**కడెం,జులై20, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన నాగిల్ల చిరంజీవి అని అతని కూతురు వేడిగా ఉన్న నూనెలో పడి



తన వెనుక భాగం పూర్తిగా కాలిపోవడంతో తన కూతురి చికిత్సను నిర్మల హాస్పిటల్లో గత నాలుగు రోజులుగా ట్రీట్మెంట్ ఇప్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆ అమ్మాయి వెనుక భాగాన పూర్తిగా ఇన్ఫెక్షన్ అయిందని,ఇక్కడ నిర్మల్లో కాకుండా హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్కి తీసుకువెళ్లి ప్లాస్టిక్ సర్జరీ చేయించాలని తెలిపారు. నాగిళ్ల చిరంజీవి చిన్న పేద కుటుంబం కావడంతో హైదరాబాద్కి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించే అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో తన కూతురితో సహ ఇంటి వద్దనే ఉండి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేసి తన కూతురి ఆరోగ్యానికి సహకరించాలని కోరుతున్నారు.దాతలు ఎవరైనా సహాయం చేయదలచిన వారు 7893615547కి ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు.

తీవ్ర మనస్తాపానికి గురై

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**కడెం,జులై20, సూర్య మేజర్ న్యూస్ :**

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం చెందిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలంలో చోటుచేసుంది. శనివారం రోజున కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాండవపూర్ గ్రామానికి చెందిన కొట్టే కిరణ్ 28 సంవత్సరాల వయసుగల యువకుడు ఇంట్లో మనస్పర్ధలు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 12వ తేదీన గుర్తు తెలియని పురుగుల మందు సేవించగా, కుటుంబీకులు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగ నిర్మల్ ఆసుపత్రిలో శనివారం రోజున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. మృతునికి భార్య,ఒక కొడుకు,ఒక కూతురు ఉన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



**ఖానాపూర్, జూలై 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజలింగం మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేటట్లు తల్లిదండ్రులు చూడాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానం చెప్పినారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సలహాలు సూచనలు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్ ప్రసాద్, భూషణ్, వాణిశ్రీ, మెహర్ తన్వీర్, హాస్టల్ వార్డెన్ స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నిర్మాణం జరుగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాదు టౌన్,జులై20,సూర్య మేజర్ న్యూస్**

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను (ఏటిసి ) స్థానిక ఐటిఐసెంటర్లో



నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణ పనులను శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని,అదిలాబాద్ జిల్లాలో 1.అదిలాబాద్ ఐటిఐ కేంద్రంలో, 2.ఉట్నూర్లో మంజూరు చేయడం జరిగిందని, ఒక సెంటర్కు 4 కోట్ల 76 లక్షల కాగా అదిలాబాద్లో జులై 6వ తేదీన,ఉట్నూర్లో జులై 18వ తేదీన భూమి పూజ చేయడం జరిగిందని,ఈ నిర్మాణ పనులను నవంబర్లోగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.కొత్తగా నిర్మిస్తున్న టెక్నాలజీ సెంటర్ లో కొత్తగా ఆరు కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందని, 6 కోర్సులకు గాను 122 సీట్లు, 12 యూనిట్లుగా ఉన్నాయని తెలిపారు.నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులను చేపట్టాలని ఆన్నారు.అనంతరం ఐటిఐ ఇనిస్టిట్యూట్ సందర్శించి కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, కుట్టు మిషన్, స్టెనోగ్రాఫర్ గదులను , కోర్సుల వివరాలు, హాజరవుతున్న విద్యార్థుల రిజిష్టర్లను పరిశీలించారు.ఇందులో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఐటిఐ సూపెరిండెంట్ అశోక్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ పాఠశాలలో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ



**ఖానాపూర్ టౌన్ జూలై 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో గల జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల యందు వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వెంకటేష్ పాల్గొని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినారు. గ్రామీణ ప్రాంతాల్లో వెయిట్ లిఫ్టింగ్ డెవలప్ చేయాలి, ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో మస్కాపూర్ పాఠశాలను సందర్శించినట్టు తెలిపారు.విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించి ప్రత్యేక టెక్నిక్కులను వివరించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులునరేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమామ్, నిర్మల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ షోయబ్ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం జాడి శ్రీనివాస్,శేఖర్, శంకర్, దీప్తి, శోభ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్యాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**నిర్మల్ జులై 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం చిట్యాల్ గ్రామంలో పోలీసులు శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 102 బైక్స్, మూడు ఆటోలు, కారు, టాటామ్యాజిక్, టెంపో వాహనం స్వాధీనం చేసుకున్నారు.డీఎస్పీ గంగారెడ్డి మాట్లాడుతూ ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.



## యువతకు అవగాహన కార్యక్రమం



**ఖానాపూర్ టౌన్ జూలై 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల సీఎం రావు గార్డెన్ నందు గంజాయి, మదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, రోడ్డు భద్రత, షీ టీం, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిఐ సైదారావు,ఎస్ఐ లింబాద్రి పాల్గొని ప్రసంగించినారు.

### కౌట్ల - బి గ్రామంలో
## అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం



**సారంగాపూర్ జూలై 20. సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్: మండలంలోనికౌట్ల(బి)గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట– అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ స్కూల్ కు పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ గౌరి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ రాధ అన్నపూర్ణ రాధ జ్యోతి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని
## వ్యాపారస్తులకు బెదిరింపులు
### - నకిలీ విలేకరుల హల్చల్

**లక్షెట్టిపేట,జులై 20, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో ఈ మధ్యన ద్విచక్ర వాహనాలకు ఎలాంటి వార్తలు రాయకుండా కొందరు ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని పలు వ్యాపారస్తులను బెదిరించిన సంఘటనలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయి. శనివారం మధ్యాహ్నం లక్షెటిపేట పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ యజమానిని ఓ ముగ్గురు వ్యక్తులు విలేకరులమని చెప్పి పదివేల రూపాయలు ఇవ్వమని డిమాండ్ స్వీట్ హౌస్ దుకాణం యజమానిని బెదిరించారు. అయితే నాకేంటి నేనెందుకు ఇవ్వాలని ఆయన వాదనపెట్టడంతో విలేకరుల ముసుగులో వచ్చిన వారు కొంత వెనక్కి తగ్గి ఆ స్వీట్ హౌస్ షాపులో 350 రూపాయల విలువ గల స్వీట్లు, చిరుతిళ్లు తిని విలేకరులమని చెప్పి 150 రూపాయలు మాత్రమే ఇచ్చి వెళ్లారు. తనకు జరిగిన విషయాన్ని స్థానికులతో చెప్పుకున్నాడు. తన సీసీ కెమెరాలు వచ్చిననకిలీ విలేకరుల అవతారాలు రికార్డు అయినాయి. బాలా స్వీట్ యజమాని ఆ నకిలీ విలేకరుల పట్ల పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. ఇలాంటి నకిలీ విలేకరుల పట్ల వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, జాగ్రత్తగా ఉండాలని లక్షెట్టిపేట పోలీసులు సూచించారు.



## ఘనంగా అంతర్జాతీయ చదరంగ దినోత్సవం



**మందమర్రి టౌన్, జులై 20, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చదరంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన మానవ చదరంగం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రజా ఆదరణ పొందిన ఆటలలో చదరంగం ఒకటని, ఈ ఆటలో తెలివి తేటలు మాత్రమే సరిపోవని, కఠినమైన శిక్షణ కూడ ఉండాలని అన్నారు. చదరంగంలో కాయిన్స్ తో ఆడించడం సహజమని, 32




మంది చదరంగం క్రీడాకారులతో మానవులనే చదరంగం లోని కాయిన్స్ గా ఉపయోగించి చదరంగం ఆడటం వినూత్నంగా ఉందని, ఇది చాలా గొప్ప ఆలోచనని చెస్ అసోసియేషన్ సభ్యులను పాఠశాల సిబ్బందిని అభినందించారు. చదరంగం ఆడటం వల్ల వారి మేధస్సుకు పదును పెడుతూ, వ్యూహాత్మక ఎత్తుగడలతో పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని, పాఠశాల యాజమాన్యం ఇలాంటివి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల చైర్మన్ దామెర్ల రమా సిద్దయ్య, మాజీ ఎంపీపీ, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వజీర్ సుల్తాన్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి, ఈగ రవికిరణ్, చీఫ్ ఆర్బిటర్ అంబాలా కల్పనా, పీఈటి కుమార్, రేణుక, పాఠశాల ప్రిన్సిపల్ కె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### గొలేటి జిఎం ఆఫీస్ ముందు
### సింగరేణి కార్మిక ఐక్యవేదిక సంఘాల ధర్నా.

**బెల్లంపల్లి టౌన్, జులై 20 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లిసింగరేణి బ్లాకులను వేలం నుండి ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు శనివారం గోలేటి డివిజన్ సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షత వహించగా ఐక్యవేదిక నాయకులు హెచ్ఎం ఎస్ నుండి జక్కుల నారాయణ,ఎఫ్ట నుండి ఎండి చాంద్ పాషా, టి ఎస్ యు ఎస్ నుండి నీరటి రాజన్న, ఏఐఎఫ్ టు యు నుండి జి రాములు,టి ఎన్ టి యు సి నుండి ఈ టి.మణిరం సింగ్, ఐఎఫ్టియు నుండి మేకల రాములు. ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కాపాడుకోవడమే తమ లక్ష్యమని ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరగకుండా చూడడమే మా అందరి ఎజెండా అని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు నిందితుల రిమాండ్

**లక్షెట్టిపేట,జులై 20, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో ఈనెల 17వ తారీకున ఆత్మహత్య చేసుకుని చనిపోయిన శిషోద్యల ప్రతాప్ సింగ్ మృతికి కారణమైన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరిగింది. ముగ్గురు నిందితులు మృతుకికి అధిక డబ్బులు వడ్డీకి అప్పుగా ఇవ్వడంతో పాటు తనతో జూదం ఆడించి డబ్బులు మొత్తం కాజేయడంతోపాటు వారానికి పదివేలు వడ్డీ తీసుకుని ఇంకా డబ్బులు కావాలని ఇబ్బందికి గురిచేసి మరణానికి కాయణమైనట్లు మృతుడు సూసైడ్ నోట్లో రాయగా దాని ఆధారంగా విచారణ చేపట్టి ముగ్గురు నిందితులైన గోదావరి రోడ్డుకు చెందిన మహమ్మద్ కలీం, ఇటిక్యాలకు చెందిన పెట్టేం తిరుపతిస్వామి, గంపలపెల్లికి చెందిన ఎగ్గడి జగ్గన్న లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండుకు తరలించడం జరిగింది. అదేవిధంగా మృతుడు రాసిన సూసైడ్ నోట్ఆధారంగా విచారణ కొనసాగుతుంది. ఎస్సైసతీష్ తెలిపారు.

### సిఎస్ఐ చర్చ్‌ను
## సందర్శించిన ఎమ్మెల్యే వివేక్



**మందమర్రి టౌన్, జులై 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోనే పెద్ద చర్చిగా ప్రసిద్ధి గాంచిన మార్కెట్ సమీపంలోని సిఎస్ఐ చర్చి ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సందర్శించగా చర్చ్ పాస్టరెట్ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. చర్చి 50 వసంతాల ప్రాశస్త్యతను తెలుపుతూ రేవ పెద్దలు యూర్మియ పాస్టర్, సంఘ పెద్దలు ఫాస్టరేట్ సెక్రటరీ బి రవి, పాస్టరేట్ ట్రెజరర్ బి కిషోర్ కుమార్, కే రాజారత్నం, టీ లూథర్ ల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చర్చ్ ను శనివారం సందర్శించారు. చర్చి నిర్మాణం చేపట్టి నవంబర్ నెలతో 50 వసంతాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా చర్చి మరమ్మత్తుల గురించి మత పెద్దలతో చర్చించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే క్రిస్టియన్ మైనార్టీల సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఎమ్మెల్యే వివేక్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్, కడలి(గుడ్ల) శ్రీనివాస్, గుడ్ల రమేష్, జమాల్పురి నర్సోజి, రంజిత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - ఎస్పి జానకి షర్మల

**నిర్మల్ జూలై 20, సూర్య మేజర్ న్యూస్**



భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి విపత్కర సమయంలో సహాయం కోసం నిర్మల్ పోలీస్ లు క్షణాల్లో మీ వద్దకు చేరుతారని జిల్లా ఎస్పీ జానకి షర్మిల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24/7 పోలీసు సిబ్బంది అందుబాటులో సహాయం కోసం డయల్ 100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతాం,రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రాకూడదని ఎస్పీ తెలిపారు. పోలీసు యంత్రాంగం, శిక్షణ పొందిన పోలిస్ బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి లేదా కంట్రోల్ రూమ్ 8712659555 కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా కోరారు.

సూర్య



### కార్మికుల సమస్యల పరిష్కారానికి

## ఐఎన్టియుసి నిరంతర పోరాటం

### - ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య



**మందమర్రి టౌన్, జులై 20, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికుల పక్షపాతిగా సమస్యలు వచ్చినపుడు ముందుండి, సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య అన్నారు. కేకే 5 గనిపై ఐఎన్టియుసి ఆధ్వర్యంలో శనివారం బాయిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గని లో నెలకొన్న సమస్యలను ఐఎన్టియుసి నాయకులు కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ గుర్తింపు సంగం ఎన్నికల్లో గెలిచిన, ఓడిన కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి ఎల్లప్పుడూ నిఖరంగా పోరాడుతుందన్నారు. ఐఎన్టియుసి నేత బి జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అనంతరం సింగరేణికి కొత్త గనుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించడంతో దేశ ప్రధానికి రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా సింగరేణి బ్లాకులను కేటాయించాలని విన్నవించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం గని రక్షణ అధికారి, పిట్ ఇంజనీర్, సంక్షేమ అధికారులతో కార్మిక సమస్యలను చర్చించి కార్మికుల సంక్షేమం కోసం చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చటాయి సబ్బల్లు, డ్రిల్ బిట్లు నాణ్యమైనవి సరఫరా అయ్యేలా చూడాలని, మహిళా కార్మికులకు సులువైన పనులు అప్పగించాలని, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు నాణ్యమైన పనిముట్లు సరఫరా అయ్యేలా చూడాలని, బూట్లు, గ్లౌజులు తదితర రక్షణ పరికరాలు సకాలంలో సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గనిపై శ్రమదానం విధానాన్ని నిలిపివేయాలని, లైన్ మెన్ కార్మికులకు అవసరమైన నాణ్యమైన పనిముట్లను సరఫరా చేయాలని, పంపు ఆపరేటర్లకు అండర్ గ్రౌండ్ లో సరిపడా గాలి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, రెండో బదిలీ కార్మికులకు అనుకూలంగా ఉండేలా కొంచెం ముందే క్యాంటీన్ తెరవాలని తెలిపారు. ఉత్పత్తితో పాటు రక్షణకు సైతం అత్యధిక ప్రాధాన్యం ఉండేలా చూడాలని, దీనికి ఐఎన్టీయూసీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. కార్మికుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలను గని మేనేజర్ దృష్టి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటి చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, గని పిట్ కార్యదర్శి భీమారపు సదయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమాండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు అడుగుల రవి, పవన్, కల్పన, కలమండ స్వామి, కృష్ణమోహన్, కొమరయ్య, రమేష్, రాజేందర్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలల పనివేళల్లో మార్పు: డీఈఓ

**నిర్మల్ జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళల్లో ప్రభుత్వం మార్పు చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం9. 30నుంచి సాయంత్రం4. 45 నిమిషాలకు బదులుగా,ఉదయం 9గంటల నుంచి సాయంత్రం4. 15 వరకు పాఠశాలలు పనిచేస్తాయని పేర్కొన్నారు. సోమవారం నుంచి మారిన పనివేళలు అమలు అవుతాయని, ఈ విషయాన్ని విద్యార్థులు,తల్లిదండ్రులు గమనించాలని కోరారు.




## అందుబాటులోకి కడెం ప్రాజెక్టు

### - రూ. 9.26 కోట్లతో మోటార్లు, గేట్లు మరమ్మత్తులు
### - ప్రభుత్వాన్ని ఒప్పించిన మంచిర్యాల,ఖానాపూర్ ఎమ్మెల్యేలు



**లక్షెట్టిపేట,జులై20, సూర్య మేజర్ న్యూస్**

గత బీఆర్ఎస్ పాలనలో కడెం ప్రాజెక్టు తీవ్ర నిర్లక్షనికి గురయ్యిందని, అయినా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రభుత్వం ను ఒప్పించి రూ. 9.26 కోట్ల నిధులు మంజూరు చేయించి, మోటార్లు, గేట్లు, ఇతర మరమ్మత్తులు చేయించి వానాకాలం పంటకు ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చామని డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గత రెండేళ్ళుగా వరదలతో దెబ్బతిన్న కడెం ప్రాజెక్టు మరమ్మతులకు నోచుకోలేదని, ప్రాజెక్ట్ పరిస్థితిని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు రాష్ట్ర ప్రభుత్వంను ఒప్పించి రూ. 9.26 కోట్ల నిధులు విడుదల చేయించారన్నారు. దీంతో వరద గేట్లను, మోటార్లను, ఇతర నూతన విడి భాగాలను అమర్చారన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు సిద్ధం అయిందని, ఎగువ కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్ లో వరద నీరు చేరుతుందన్నారు. నీటి మట్టం పెరగడంతో రేపు నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా ప్రాజెక్టు మరమ్మతుల కు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రెమ్ సాగర రావుకు మంచిర్యాల నియోజకవర్గ రైతుల తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున వారికి ధన్యవాదాలు తెలియ జెస్తున్నామన్నారు. గత రెండు సీజన్ లలో రైతులకు బీఆర్ఎస్ తీరని అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెలి రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంకతి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాందెని వెంకటేష్, కొ ఆప్షన్స్ సయ్యద్ అలీ, కాంగ్రెస్ నాయకులు నలిమెలి సత్తయ్య,అన్నం చిన్నన్న, ఉత్తూరి రవీందర్,గుండ శ్రీనివాస్,రంజీత్ సింగ్ బోడ రాజు,నల్లపు పోచన్న, సందెల సురేష్, బుద్దె తిరుపతి, ఆజీ, నవీన్, వీందర్, రాజమౌళి, తిరుపతి, నాగ,రాకేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో

## దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

**మందమర్రి టౌన్, జులై 20, సూర్య మేజర్ న్యూస్.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో దివ్యాంగులకు స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఒకరి మీద ఆధార పడకుండా జీవనం సాగిస్తున్న మాపై ప్రభుత్వం కరుణ చూపాలని అన్నారు. బోగస్ సర్టిఫికెట్లతో వికలాంగుల పేరుతో ఉద్యోగాలు, పెన్షన్ తీసుకుంటున్న వారిని గుర్తించి, తక్షణమే వారి సదరన్ సర్టిఫికెట్ రద్దు చేసి, అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలన్నారు. దివ్యాంగుల చట్టం 2016 ను పగడ్బందీగా అమలు చేసి, చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని, వంద శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు పది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, రైలు, బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. దివ్యాంగుల ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పిస్తూ పదోన్నతులు, ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాల్లో శారీరక దివ్యాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందర ర్యాంపు నిర్మించి వీల్ చైర్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని,నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని, చౌక ధరల దుకాణం, మీ సేవ కేంద్రాల కేటాయింపులో సైతం వికలాంగులకు అవకాశం కల్పించి, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ ఇవ్వాలని,ప్రైవేటు రంగాలలో సైతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. వికలాంగుల సౌకర్యార్థం ప్రతి జిల్లా కేంద్రంలో పాఠశాల ఏర్పాటు చేసి, హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. దేశ వ్యాప్తంగా దివ్యంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు.

## ముదిరాజ్, ముత్తరాసి, తెనుగోళ్లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి పునరుద్ధరించాలి

**మందమర్రి టౌన్, జులై 20, సూర్య మేజర్ న్యూస్.**

అభయ హస్తంలో పేర్కొన్న విధంగా ముదిరాజ్, ముత్తరాసి, తెనుగోళ్లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి పునరుద్ధరణ చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ కమిషన్ కు ఆదేశాలు జారీ చేసి, ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహశీల్దార్ చంద్రశేఖర్కు అందజేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు యాదగిరి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేయడం హర్షనీయమని,దానికి ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో ఎక్కువ భాగంలో ఉన్న ముదిరాజులు సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో అత్యంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తంతో ముదిరాజుల్లో కొంత విశ్వాసాన్ని కలిగించిందన్నారు.చెరువు, కుంటలపై, మత్స్య సంపదపై ముదిరాజ్, ముత్తరాసి, తెనుగు, బెస్త గంగపుత్ర, గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్లు నిధులు మంజూరు చేసి, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని, తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించి, దానికి ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ గా నియమించాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం



తెలంగాణ మత్స్య కోఆపరేటీవ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి, చైర్మన్ ను పాలక మండలిని నియమించాలని,50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్, మత్స్యకారుల సైతం ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ముదిరాజుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు.ఉచిత చేప పిల్లల పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని, లేదా దానికి సమానమే నగదును సొసైటీలకు అందజేయాలన్నారు. రాజకీయరంగంలో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించి, శాసనమండలిలో మూడు స్థానాలు,రాజ్యసభలో ఒక స్థానం, దాదాపు పది కార్పొరేషన్లు ముదిరాజ్ లను చైర్మన్గా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు గరిగే సుమన్,యాదగిరి మహేందర్,చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.